నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT
నల్లగొండ
శుక్రవారం 3 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 3, 2023
NALGONDA
పేజీలు : 12
PAGES

# నేటి నుంచి నామినేషన్లు

ఈ నెల 10 వరకు స్వీకరణ.. 13న స్క్రూటినీ, 15న ఉపసంహరణ

30న పోలింగ్.. డిసెంబర్ 3న కౌంటింగ్

జిల్లా వ్యాప్తంగా ఆరు చోట్ల ఆర్వో కేంద్రాలు

పటిష్ట ఏర్పాట్లు చేసిన అధికారులు

నిబంధనలు పాటించాలి.. ఉల్లంఘిస్తే చర్యలు

విలేకరుల సమావేశంలో కలెక్టర్ ఆర్వీ కర్ణన్

3లో..




నల్లగొండలోని రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయం

రాష్ట్ర వ్యాప్తంగా సాధారణ ఎన్నికలకు శుక్రవారం ఎలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయనుండగా.. ఆ వెంటనే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్నదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్వీ కర్ణన్ తెలిపారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎస్పీ అపూర్వరావుతో కలిసి గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, రోజూ ఉదయం 11నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు స్వీకరిస్తామని తెలిపారు. ఇందుకోసం జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పటిష్ట ఏర్పాట్లు చేశామన్నారు. 13వ తేదీన స్క్రూటినీ నిర్వహిస్తామని, 15వరకు ఉపసంహరణకు గడువు ఉన్నదని చెప్పారు. ఈ నెల 30న ఉదయం 7నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్, డిసెంబర్ 3న కౌంటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉన్నందున నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆర్వో కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, లోపలికి నలుగురికి మాత్రమే అనుమతి ఉంటుందని ఎస్పీ అపూర్వ రావు తెలిపారు.

– నల్లగొండ, నవంబర్ 2

## నామినేషన్లకు శుభ ఘడియలు

### 7, 8, 9తేదీల్లో ఎక్కువగా దాఖలయ్యే అవకాశం

రామగిరి, నవంబర్ 2 : అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం నుంచి ఈ నెల 10వరకు కొనసాగనుంది. కాగా.. నామినేషన్లు సమర్పించేందుకు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు మంచి ముహూర్తాలు చూసుకుంటున్నారు. ఈ నెల 4, 7, 8, 9, 10 తేదీల్లో మంచి ఘడియలు ఉన్నట్లు పురోహితులు, సిద్ధాంతులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో తమకు అనుకూలమైన తేదీల్లో నామినేషన్లు వేసేందుకు అభ్యర్థులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అత్యధికంగా ఈ నెల 7, 8, 9తేదీల్లో నామినేషన్లు దాఖలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది.

4లో..



# విపక్షం.. గందరగోళం

## అభ్యర్థులను తేల్చుకోలేక సతమతం

- కాంగ్రెస్‌లో మూడు సీట్లపై వీడని పీటముడి
- మరో నాలుగు స్థానాల్లో బీజేపీ అభ్యర్థుల ఖరారు
- ఆరు స్థానాల్లో పోటీకి సిద్ధమవుతున్న సీపీఎం
- నేడు స్పష్టత రానున్న సీపీఐ స్థానాలు
- ఇప్పటికే ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ అభ్యర్థులు
- నేడే ఎన్నికల నోటిఫికేషన్.. ప్రారంభం కానున్న నామినేషన్ల స్వీకరణ

4లో..

అసెంబ్లీ ఎన్నికల పర్వంలో నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ షురూ కానుండగా.. విపక్షాలు ఇంకా అభ్యర్థులను తేల్చుకోలేక గందరగోళంలో కొట్టుమిట్టాడుతున్నాయి. శుక్రవారం నుంచి ఈ నెల 10 వరకు నామినేషన్లు స్వీకరించనుండగా.. ఇప్పటికే బీ ఫారాలు అందుకున్న బీఆర్ఎస్ అభ్యర్థులంతా ప్రచారంలో దూసుకుపోతూ నామినేషన్ల దాఖలుకు సిద్ధమవుతున్నారు. ప్రతిపక్షాలైన కాంగ్రెస్, బీజేపీ, వామపక్ష పార్టీలు మాత్రం నేటికీ అన్ని స్థానాల్లో తమ అభ్యర్థులెవరో తేల్చుకోలేక పోతున్నాయి. కాంగ్రెస్ పార్టీలో మూడు స్థానాల్లో అనిశ్చితి కొనసాగుతుండగా.. బీజేపీ గురువారం మరో నాలుగు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. కాంగ్రెస్‌తో పొత్తు ఉంటుందని ఇన్నాళ్లు వేచిచూసిన సీపీఎం.. ఒంటరిగా పోటీకి సిద్ధపడింది. జిల్లాలో మొత్తం ఆరు స్థానాల్లో పోటీ చేస్తామని ఆ పార్టీ ప్రకటించింది. సీపీఐ విషయంలో కాంగ్రెస్‌తో పొత్తు, పోటీ స్థానాలపై నేడు స్పష్టత రానున్నట్లు తెలిసింది. ఓ వైపు బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారంలో తనదైన శైలిలో దూసుకుపోతుంటే.. విపక్షాల్లో నెలకొన్న గందరగోళంపై ప్రజల్లోనూ ఆసక్తికర చర్చకు దారితీసింది.

– నల్లగొండ ప్రతినిధి, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ)

## జిల్లాకు ఎన్నికల వ్యయ పరిశీలకుల రాక

పార్టీలు, అభ్యర్థుల వ్యయాలను లెక్కించేందుకు రంగంలోకి..

4

మిర్యాలగూడ, సాగర్ నియోజకవర్గాలకు డీఎం నిమ్జే.. దేవరకొండ, మునుగోడుకు ఎంఆర్ సతీశ్ గురుమూర్తి

## బీజేపీకి ఇంద్రసేనారెడ్డి గుడ్‌బై

పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడి పదవికి రాజీనామా

కార్యకర్తలు, ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా పార్టీ నాయకత్వం పని చేస్తున్నదని విమర్శ

6లో..

## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి



నేరేడుగొమ్ము మండలం కాచరాజుపల్లిలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, చిత్రంలో గుత్తా అమిత్‌రెడ్డి, బిల్యానాయక్

నియోజకవర్గంలో రూ.186 కోట్లతో లిఫ్ట్‌ల నిర్మాణం

అంబా భవానీ లిఫ్ట్‌తో నేరేడుగొమ్ము మండలం సస్యశ్యామలం

వైజాగ్ కాలనీలో ఎకో టూరిజం మంజూరు

ఎన్నికల ప్రచారంలో దేవరకొండ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవీంద్రకుమార్

III లో..

## స్వరాష్ట్రంలోనే పట్టణాల సమగ్రాభివృద్ధి

2లో..



మిర్యాలగూడ పట్టణంలోని షాబునగర్‌లో వృద్ధురాలిని ఆప్యాయంగా పలుకరిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

వేగంగా అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ మున్సిపాలిటీ

బస్తీ దవాఖానలతో చేరువైన వైద్య సేవలు

ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

ప్రచారానికి ఘన స్వాగతం.. బొట్టుపెట్టి మంగళహారతులతో ఆశీర్వదించిన మహిళలు